# రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**హోమీలను అమలు చేయడంలో సీఎం విఫలం**

**బీఆర్ఎస్ నాయకుల ధ్వజం**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) జూన్ 20:** ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అన్నదాతలను ఘోరంగా మోసం చేస్తోందని మాజీ జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య టౌన్ పార్టీ అధ్యక్షుడు బింద శ్రీనివాస్ తొర్రూర్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ హనుమండ్ల ప్రదీప్ రెడ్డిలు తీవ్రంగా విమర్శించారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూరు డివిజన్ కేంద్రంలోని రాష్ట్ర మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ మండల, పట్టణ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలపై ఈ సందర్భంగా వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన కోటా వరకు మాత్రమే పంటలు కొనుగోలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం రైతులకు మరణశాసనం వంటిదని వారు మండిపడ్డారు. వ్యవసాయాన్ని




సంక్షోభంలోకి నెట్టి, రైతు బతుకులను సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కష్టాల్లోకి నెడుతోందని విమర్శించారు. గత పదేళ్ల పాటు ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో జీవించిన తెలంగాణ రైతులను. ఈ ప్రభుత్వం మళ్లీ ఉమ్మడి రాష్ట్రం నాటి దుస్థితిలోకి నెట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమానికి రైతుల కష్టాలు, కన్నీళ్లే ప్రధాన కారణమనే విషయాన్ని ఈ సందర్భంగా వారు గుర్తుచేశారు ఈ కార్యక్రమంలో రూరల్ కమిటీ సభ్యులు మరియు పార్టీ నాయకులు నలమాస ప్రమోద్,కుర్ర శ్రీనివాస్,ఎస్.కె అంకుష్,కర్నే నాగరాజు, పేర్ల జంపన్న,ధరావత్ జై సింగ్, మాలోతు కాలునాయక్, రాయిశెట్టి వెంకన్న,కోట వెంకటేశ్వర్లు, మయూరి వెంకన్న,కొండ వెంకన్న, బిక్షపతి,బాలు నాయక్,హపవత్ సురేష్,జాటోత్ రమేష్, జాటోత్ స్వామి,పూల రమేష్, గుండాల రంజిత్,ఆశయ్య, విజయ్, భాస్కర్,బోలాగాని వెంకన్న, జటోత్ బాలునాయక్, ఖానా సలీం, తదితరులు పాల్గొన్నారు

# మహదేవపూర్ గ్రామంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టళ్లను సందర్శించిన సర్పంచ్ హసీనా బాను





**తొలి అక్షరం/మహదేవపూర్ జూన్ 20:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ గ్రామ సర్పంచ్ హసీనా బాను గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు శనివారం స్థానిక ఎస్సీ , ఎస్టీ బీసీ విద్యార్థుల వసతి గృహాలను (హాస్టళ్లను) సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా, వారు హాస్టళ్లలోని మౌలిక సదుపాయాలు, విద్యార్థులకు పెడుతున్న భోజన నాణ్యత మరియు పరిసరాల పరిశుభ్రతను స్వయంగా పరిశీలించారు. విద్యార్థులతో ఆప్యాయంగా ముచ్చటించి, వారికి ఏవైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అలాగే, మెనూ ప్రకారం రోజూ పౌష్టికాహారం అందుతుందో లేదో అని హాస్టల్ వార్డెన్లను అడిగి ఆరా తీశారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ.. "విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, ఉన్నత చదువులు చదివి గ్రామ పేరు నిలబెట్టాలని" విద్యార్థులకు సూచించారు. హాస్టళ్లలో ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని, గ్రామ పంచాయతీ తరపున హాస్టళ్లకు అవసరమైన పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు ఉప సర్పంచ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాలకు బియ్యం,నగదు అందజేత

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) జూన్ 20:** పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిల సహకారంతో మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కన్న బ్రదర్స్ జక్కా మహబూబ్ రెడ్డి, జక్కా ఇంద్రసేనారెడ్డిలు మండలంలోని అమ్మాపురం గ్రామానికి చెందిన పలు నిరుపేద కుటుంబాలకు బియ్యం,నగదును అందజేశారు. పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డిల ఆదేశాల మేరకు మండలంలోని అమ్మాపురం గ్రామానికి చెందిన మామిళ్ళపల్లి దేవేంద్ర చారి (మాటేడు గుడి పూజారి),సిరిపాటి కౌరయ్య, కిన్నెర కోటయ్య,గంధం ఎల్లయ్యలు ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందడంతో వారి కుటుంబాలను జక్కన్న బ్రదర్స్ సందర్శించి మృతుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఒక్కొక్క కుటుంబానికి రూ. 3 వేల చొప్పున రూ. 12 వేలు, 25 కేజీల చొప్పున



ఒక క్వింట బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డిల సహకారంతో మండలంలోని పలు గ్రామాలలో నిరుపేద బాధిత కుటుంబాలను అన్ని విధంగా ఆదుకుంటున్నామని తెలిపారు. నిరుపేద బాధిత కుటుంబాలను ప్రతి ఒక్కరూ ఆదుకోవాలని కోరారు. ప్రభుత్వం నుండి అందే సంక్షేమ పథకాలు వారికి సకాలంలో అందే విధంగా పూర్వ తీసుకుంటా మన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ కాందాడి అచ్చిరెడ్డి,నాయకులు ముద్దం మహబూబ్ రెడ్డి, ముద్దం విక్రం రెడ్డి,శాట్ మండల అధ్యక్షులు తీగల



కృష్ణారెడ్డి,వార్డు సభ్యులు దొనక రామ్మూర్తి, గూడెల్లి సోమ నరసయ్య,బచ్చలి కుమార్,మడిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెన్నం సోమిరెడ్డి, మాజీ సర్పంచ్ రావుల వెంకటరెడ్డి,మహంకాళి సంపత్, యర్రం రాజు యాదవ్, గూడెల్లి వెంకటేష్, మెరుగు సమ్మయ్య, మద్దెల సురేష్, సిరిపాటి శివాజీ, కళ్యాణి హరి ప్రసాద్,బాలమ్మ, కోటగిరి పెద్ద కృష్ణమూర్తి, యాసారపు రామస్వామి, గూడెల్లి ఉప్పలయ్య, ఏనుగంటి సత్యనారాయణ, మెరుగు ఉపేందర్, మద్దెల రాజు, మహంకాళి సురేష్, కొండేటి చరణ్, మహంకాళి మోహన్ రావు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్లిన అధికారులను సన్మానించిన రామన్నపేట ఎంపీడీవో ఏ. రాములు





**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 20:** రామన్నపేట మండలంలో వివిధ గ్రామాల అధికారులుగా పనిచేసిబదిలీ పై వెళ్లిన, కమలాకర్, సీనియర్ అసిస్టెంట్, పంచాయతీ కార్యదర్శులు, కదీర్, రసూల్, ఆఫీస్ సబ్ ఆర్డినేట్స్ ఎట్టయ్య, సుజాత,, నైట్ వాచ్ ఉమెన్ లను రామన్నపేట ఎంపీడీవో ఏ రాములు ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేయటం జరిగింది. అనంతరం మాట్లాడుతూ ఉద్యోగులకు బదిలీలు సర్వసాధారణమని ఏ ప్రాంతానికి వెళ్లిన మంచి అధికారిగా పేరు తెచ్చుకోవాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఏపీవో వెంకన్న ఏపిఎం జానీ రామన్నపేట పంచాయతీ కార్యదర్శి సంఘం అధ్యక్షులు బదే. చంద్రశేఖర్ జిల్లా అధ్యక్షులు వీసం నరేందర్ వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

# పుట్ట మధు జోలికస్తే ఖబర్దార్

**తొలి అక్షరం/మహదేవపూర్ జూన్ 20:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం గ్రామంలో బి ఆర్ ఎస్ నాయకులు ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మహాదేవపూర్ మండల సీనియర్ నాయకులు శ్రీపతి బాపు మాట్లాడుతూ దక్షిణ కాశిగా పేరుగాంచిన పవిత్ర పుణ్యక్షేత్రం శ్రీ కాళేశ్వరముక్తీశ్వర స్వామి వారి దేవస్థానం శిథిలావస్థ కు రాకపోయినప్పటికి కూల్చి వేసి కొత్త నిర్మాణం చెప్పడతాం అనటం సరికాదన్నారు. ఈ విషయం పై మంథని మాజీ శాసనసభ్యులు పుట్ట మధుకర్ మాట్లాడిన మాటలను అర్థం చేసుకోకుండా దూషించటం సరికాదన్నారు. దేవస్థాన నిర్మాణాన్ని మేము అడ్డుకోవటం లేదు కానీ మీ ప్రభుత్వం దగ్గర డబ్బులు లేవు అని ముఖ్యమంత్రి అంటున్నారు. మాకు, ప్రజలకు నమ్మకం కలగాలి అంటె జిల్లా కలెక్టర్ ఖాతాలో 100 కోట్లు మొదటగా జమ చేయండి అని మా పుట్ట మధు అన్న మాటలని తప్పు దొవా పట్టిస్తున్నారని అన్నారు. కనీసం ధన్వాడ దగ్గర రోడ్డు నిర్మాణం చేయటం చేతకాని శ్రీధర్ బాబు గుడిని నిర్మాణం చేస్తాడంటే ఎలా నమ్మాలి అని ప్రశ్నించారు. బి ఆర్ ఎస్ మంథని నియోజకవర్గ




మహిళా అధ్యక్షురాలు గీత భాయ్ మాట్లాడుతూ. మహాదేవపూర్ దగ్గర ఆర్చి నిర్మాణం కోసం నిధులు మంజూరయినా మూడు సంవత్సరాలనుండి అలానే ఉంది. ఆర్చి కూడా కట్టడం చెత్త కానీ శ్రీధర్ బాబుకి గుడి కట్టడం ఎలా సాధ్యం అని అన్నారు. రాబోయే సంవత్సర కాలం లో 12 సంవత్సరాలకు ఒకసారి వచ్చే ప్రజలందరూ ఎంతో పవిత్రంగా భావించి పుణ్య స్నానాలు ఆచరించే గోదావరి పుష్కరాలు రాబోతున్నాయని, ఆ సమయంలోగా గుడి నిర్మాణం జరగకపోతే వచ్చే భక్తులు రాకపోతే పుష్కరల మీద నమ్మకంతో షాప్ లు పెట్టుకున్న చిరు వ్యాపారాలు నష్టపోతారని అన్నారు. లక్షల రూపాయలతో టెండర్లు పట్టిన చిరు వ్యాపారాలు దేవస్థాన నిర్మాణం కారణంగా




గిరాకీలు లేక అస్తవ్యస్తాం అవుతున్నారు అన్నారు. అలాగే మా నాయకుడు, ప్రజల నాయకుడు అయినటువంటి పుట్ట మధుకర్ గారిని విమర్శించే అధికారం మీకు లేదన్నారు, పదవుల కోసం మొన్నటి వరకు వంగి వంగి తిరిగిన వారే ఊసరవెల్లి లాగా ఈరోజు పార్టీ లు మరి అన్నం పెట్టిన నాయకుడినే దూషించటం సిగ్గుచేటన్నారు. మా నాయకుడి జోలికస్తే ఇక సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో మహాదేవపూర్ మండల నాయకులు, కాటారం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అంకరి ప్రకాష్ , దేవస్థానం మాజీ ధర్మకర్త అడప సమ్మయ్య ,కాళేశ్వరం గ్రామ నాయకులు ఆరుట్ల పవన్, రెండవ వార్డ్ మెంబర్ నిట్టూరి మహేష్, ఆడప సంతోష్, బడికెల మహేందర్, నిట్టూరి సాయి, చకినారపు శశి, సుంకరి రంజిత్, జుబేర్, అస్లాం, చిగురు సంతోష్, మోతె సాయి, కాటారపు శ్యామ్ పాల్గొన్నారు.

# పాఠ్య పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కందిమల్ల





**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 20:** రామన్నపేట మండలం నీర్నె 0ల గ్రామ సర్పంచ్ కందిమల్ల గోపాల్ రెడ్డి ప్రభుత్వ పాఠశాల నందు విద్యార్థులకు నూతన పాఠ్య పుస్తకాలు అందజేసినారు. ప్రభుత్వ పాఠశాల ద్వారా మాత్రమే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని తెలిపినారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయం నందు గ్రామపంచాయతీ సిబ్బందికి సానిటైజేషన్ కిట్ అందజేసినారు. గ్రామపంచాయతీ సెక్రటరీ లక్ష్మి హెడ్మాస్టర్ రవి ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి లింగస్వామి కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు మాజీ వార్డ్ మెంబర్ నోముల ప్రవీణ్ చలమల్ల గోవర్ధన్ చిప్పలపల్లి జితేందర్ గ్రామపంచాయతీ సిబ్బంది ముత్యాల సాయన్న నోముల శంకర్ చిన్న పాక రాంబాబు చిప్పలపల్లి సత్తయ్య నోముల పార్వతమ్మ చిప్పలపల్లి పద్మ తదితరులు పాల్గొన్నారు

# రామన్నపేటలో నిర్వహిస్తున యోగ దినోత్సవాన్ని విజయవంతం చేయండి

**- బండ మధుకర్ రెడ్డి బిజెపి మండలాధ్యక్షులు రామన్నపేట**

**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 20:** జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా రామన్నపేట జూనియర్ కళాశాలలో మార్నింగ్ 6 గంటల 30 నిమిషాలకు యోగ డే సెలబ్రేషన్స్ చేయడం జరుగుతుంది ఈ యొక్క కార్యక్రమానికి రామన్నపేటలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరూ హాజరు కావాలని యోగ అనేది శరీర దృఢత్వాన్ని పెంపొందించడం మానసిక అస్థిరతను పోగొట్టడం లో గొప్ప సాధనగా దీన్ని భావించవచ్చు అలాంటి యోగాన్ని మన జీవన విధానంలో రోజువారి సాధనగా మలుచుకొని యోగా దినోత్సవం పురస్కరించుకొని ప్రతి ఒక్కరూ జూన్ 21 రోజున రామన్నపేట జూనియర్ కళాశాలలో నిర్వహించబోయే యోగా దినోత్సవం లో ప్రతి ఒక్కరు భాగ్యస్వాములు కావాలని కోరుతున్నాను



# అవ్వ ఆశీర్వదించు మీ బిడ్డగా ముందుకు వస్తున్న దైద రవీందర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

**తొలి అక్షరం/రామన్నపేట జూన్ 20:** అవ్వ. నన్ను ఆశీర్వదించు దళిత పేద కాలనీ పుట్టిన మీ ఇంటి దళిత బిడ్డను మీ ఆకలి బాధ మీ పేదరికం కష్టాలు.. చూసిన మీ బిడ్డగా మీ మధ్య నిలబడ్డా మీ ఆశీర్వాదాలు ఇవ్వండి మీ ముందుకు వస్తున్న.. మీ దైద రవీందర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి



